మహిళలపై...

దాడులు అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

- ఏపీమహిళా సమాఖ్య 1వ మహాసభ జయప్రదం

విశాలాంధ్ర - తిరుపతి: గురువారం ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) వెంకటగిరి నియోజకవర్గ ప్రథమ మహాసభ సామాజిక హక్కుల వేదిక ఆఫీసు వద్ద పి.సెల్వి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) రాష్ట్ర అధ్యక్షు రాలు జయలక్ష్మి , పాల్గొని మొదటగా జెండా ఆవిష్కరణ చేశారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి మాట్లాడుతూ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు 1954 జూన్ 4న కలకత్తాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళా సాధికారత గురించి గొప్పలు చెప్పుకుంటున్న ప్రభు త్వం మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలు దాడులు అవమానాలు అరికట్టడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు ,అత్యాచారాలు, వేధింపులు, హింస అవమానాలు అరికట్టాలని అన్నారు. రాజకీయ హక్కుల కోసం ఓటు హక్కు కోసం కార్మిక, మహిళలు సమ్మె చేశారని అన్నారు. ఈరోజు అందరికీ ఓటు హక్కు ఉందని అన్నారు కానీ రాజకీయంగా నిర్ణయాలు చేసే స్థాయిలో స్త్రీల పాత్ర నామమాత్రంగా ఉం దని అన్నారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమైక్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి నదియా మాట్లాడుతూ సామాజికంగా చూసినప్పుడు స్త్రీల సమస్యలు పెరిగాయని అన్నారు. ఆడ పుట్టుక పుట్టాక ఇంటా, బయట వేధింపులు, అత్యాచారాలు, అవమానాలు, అసమానతలు, ఎదుర్కోవడం జరుగుతుందని అన్నారు. కుటుంబ బాధ్యతలకే పరిమితమైన మధ్య తరగతి మహిళలే కాక ఉద్యోగినులు సాధారణ కార్మిక స్త్రీలు కూడా హింసను ఎదుర్కోవటం తప్పడం లేదని అన్నారు. మంచినీరు కంటే ప్రభుత్వాదాయం కోసం మద్యానికి ప్రాధాన్యత ఇవ్వటం వలన ఇంటా బయట మహిళలు అవమానాలకు గురవుతున్నారని అన్నారు. గడప దాటి బయటకు వెళ్లిన ఆడబిడ్డలు క్షేమంగా ఇంటికి వస్తారనే నమ్మకం లేదని అన్నారు. మహిళల మానప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన రక్షకభటులే భక్షకుబట్టలవుతున్నారని అన్నారు. అనంతరం ఎన్ఎఫ్ఐ డబ్ల్యు తిరుపతి జిల్లా అధ్యక్షులు చెంచమ్మ మాట్లాడుతూ షష్టిపూర్తి చేసుకున్న స్వాతంత్రం భారతంలో వరకట్న దురాచారాలు దుశ్శాసన పర్వాలు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు ప్రేమ పేరుతో పీకల కోయడం యాసిడ్ దాడులు చేయడం జరుగుతూనే ఉన్నాయని అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఏపీ మహిళా సమైక్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) వెంకటగిరి నియోజకవర్గ నూతన కమిటీఅధ్యక్షులు-పి సెల్వి, కార్యదర్శి-వై మంజుల ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ఎన్.కె రేష్మఆర్గనైజింగ్ సెక్రటరీకె మంజులఉపాధ్యక్షులు సుజాత జ్యోతి సుమ పార్వతి జాయింట్ సెక్రటరీలు ఆదిలక్ష్మి సుబ్బరత్నమ్మ ఇంద్రమ్మ రాజేశ్వరి కోశాధికారి సుజాత మరో 10 మంది కమిటీ సభ్యులు మొత్తం 23 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి వడ్డిపల్లి చంగయ్య, పట్టణ కార్యదర్శి శివకుమార్, దక్కిలి మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు బాలయ్య పల్లి మండల జాయింట్ సెక్రెటరీ కృష్ణయ్య శాఖా కార్యదర్శులు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి: ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి వ్యవస్థాపకులలో ఒకరైన గరికపాటి రాజారావు స్మారార్థం తీసుకొచ్చిన 2023 నూతన క్యాలెండర్ను గురువారం తిరుపతి బైరాగి పట్టేడ లోని సిపిఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి . మురళి , ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య , సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ ప్రజా జానపద కళలు ప్రజా చైతన్యానికి , మానసిక వికాసానికి దోహదపడుతూ సమాజ అభివృద్ధికీ ఎంత గానో ఉపయోగ పడుతుందన్నారు . దేశ స్వాతంత్ర్య పోరాటం లో పాట ప్రముఖ పాత్ర పోషించిందని గుర్తు చేశారు . నేడు దేశంలో నరేంద్ర మోడీ విధానాలు, రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలన అత్యంత బాధాకరంగా ఉందని నేటి ప్రజానీకాన్ని చైతన్యపరిచి పాలక ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నూతన కళారూపాలను తయారు చేసి రానున్న రోజుల్లో పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ముందుండి పనిచేయాల్సిన ఆవశ్యకత ప్రజానాట్యమండల కుందన్నారు. 2023 నూతన సంవత్సర క్యాలెండర్ను తీసుకురావడం కోసం ఎందరో ప్రముఖులు సహాయ సహకారాలు అందించారనీ , అందించిన ప్రతి ఒక్కరికీ ప్రజానా ట్యమండలి రాష్ట్ర సమితి నుంచి కృతజ్ఞతా అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి విజయలక్ష్మీ, ఎ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి కె రాధాకృష్ణ , మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బి . నదియా , ఎన్ .మంజుల , ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర ఆఫీస్ బేరర్ మారెళ్ల శ్రీనివాసులు , జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతా రవి , జింకా నాగరాజు , సహాయ కార్యదర్శి దప్పు సూరి , డోలక్ సుబ్బు , కోశాధికారి బి . నాగభూషణం , ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు వి . ఉదయ్ కుమార్ , ఎ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం రామకృష్ణ , ఓటేరు కృష్ణ , శాఖ కార్యదర్శి కె పద్మనాభ రెడ్డి , శేఖర్ మాస్టర్ , ఓం రాజ్, తేజ , సరిత , ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో 9మంది నిందితులకు యావజ్జీవం

గూడూరు కోర్టులో సంచలన తీర్పు

విశాలాంధ్ర - గూడూరు : అల్లూరు మండలం వెలిచర్లలో 2013 లో జరిగిన కోవూరు రామయ్య హత్య కేసులో గూడూరు ఏడవ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు జడ్జి 9 మంది ముద్దాయిలకి ఒక్కొక్కరికి రూ.12,000 నగదు జరిమానతో పాటు యావజ్జీవగార శిక్ష విధించారు. ఒకే గ్రామానికి చెందిన ఇరువర్గాల మధ్య 2013లో పాత కక్ష్యలతో ఓ వర్గంకు చెందిన 10 మంది కలసి కోవూరు రామయ్య అనే వ్యక్తిని మారణాయుధాతో హత్య చేశారు. హత్యా నేరం రుజువు కావడంతో గురువారం 10మంది నిందితులకు శిక్ష ఖరారయింది.

ఏ1ముద్దాయి చనిపోవడంతో 9 మంది నిందితులను నెల్లూరు సెంట్రల్ జైల్ కు తరలించారు. నిందితుల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

బాధితుల తరపున కేసును ఏపీపీ సుహాసిని వాదించారు. గూడూరు కోర్టులో తొలిసారిగా శిక్ష ఖరారు కావడంతో సంచలనం అయింది.

ఆపదలోనే కాదు.. ఆనందంలోనూ తోడుగా..!

- పండుగ వేళ ప్రతి ఇంట ఆనంద హేల - చంద్రగిరిలో ప్రతి ఇంటికీ చెవిరెడ్డి కానుక
- ఇంటికి పెద్ద కొడుకుగా బట్టలు పెట్టిన ఎమ్మెల్యే చెవిరెడ్డి
- స్వయంగా పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : "చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను తన సొంత కుటుంబం కంటే ఎక్కువగా చూసుకుంటూ.. ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా ముందుండి సాయం చేయడం.. కరోనా వంటి విపత్తు వచ్చినా.. ఆరోగ్య సమస్య వచ్చినా.. వర్షాలు, వరదలు వచ్చినా.. నేనున్నాను అంటూ అండగా నిలిచి నిత్యం ప్రజల సంక్షే మం, పల్లెల్లో అభివృద్ధి కోసం పరితపించే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వంటి మంచి మనస్సున్న వ్యక్తి మనకు ఎమ్మెల్యేగా దొరకడం మనం చేసుకున్న అదృష్టం.. ఆపదలోనే కాదు ఆనంద సమయంలో కూడా వెన్నంటి నిలవాలన్న ఆలోచనతో ప్రతి ఇంటికి ఒక పెద్ద కొడుకుగా కొత్త బట్టలు పంపించారు.. మన అభిమాన నేత చెవిరెడ్డి పంపించిన సంక్రాంతి కానుకను స్వీకరించి ఆనందంగా పండుగ జరుపుకుందాం.." అంటూ తిరుపతి రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం రామచంద్రపురం మండలం సొరకాయల పాళెం, కమ్మపల్లి ,నెన్నూరు,పీవీ పురం, నడవలూరు, గంగిరెడ్డి పల్లి ప్రాంతాల్లో యువనేత చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పర్యటించారు. ఎక్కడికక్కడ సంక్రాంతి కానుకలను అందిస్తూ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. **ప్రతి ఇంటా 'చెవిరెడ్డి' సంక్రాంతి కానుక సందడి:**సంక్రాంతి పండుగ వేళ.. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో ప్రతి ఇంట ఎమ్మెల్యే చెవిరెడ్డి పంపిన సంక్రాంతి కానుకలు సందడి చేశాయి. తన నియోజకవర్గ ప్రజలు ఆనందంగా గడపాలని ప్రతి ఇంటికి పెద్ద కొడుకు స్థానంలో సంక్రాంతి కానుకగా బట్టలు పంపించారు. కానుక తీసుకున్న ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీసిటీని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు

విశాలాంధ్ర- సత్యవేదు: భారత్ దర్శన్ స్టడీ టూర్లో భాగంగా 2022 బ్యాచ్ కు చెందిన 20 మంది ట్రైనీ ఐఏఎస్ అధికారులు గురువారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ వీరికి సాదర స్వాగతం పలికారు. ప్రపంచశ్రేణి మౌలిక వసతులు, ప్రత్యేకతలతో పాటు దేశంలోని భారీ పారిశ్రామిక పార్కులలో ఒకటిగా శ్రీసిటీ ఎలా ఉద్భవించింది, మేక్-ఇన్-ఇండియా నినాదం మేరకు అత్యంత వేగంగా ఉద్యోగాల కల్పన, ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థకు ఎలా ఊతమందించి అన్న అంశాలను వారికి వివరించారు.శ్రీసిటీ మౌళిక సదుపాయా లు,వ్యాపార అనుకూల వాతావరణం అద్భుతం అంటూ ట్రైనీ ఐఏఎస్ ల బృందం లీడర్ చిరంజీవ్ ఆనంద్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇతరులు అనుసరించాల్సిన ఒక మోడల్ గా దీనిని అభివర్ణించారు. శ్రీసిటీ వాతావరణం, పారిశ్రామిక మౌళిక సదుపాయాలు ఇక్కడ 'సులభతర వ్యాపారం', 'సులభతర జీవసౌలభ్యాన్ని' నిర్ధారిస్తున్నాయన్నారు.ట్రైనీ ఐఏఎస్ అధికారుల పర్యటన పట్ల సంతోషం వ్యక్తం చేసిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ట్రైనీ ఐఏఎస్ లే కాకుండా దేశ విదేశాలకు చెందిన అధికారులు, వ్యూహకర్తలు, నిర్వాహకులు, సాంకేతిక నిపుణులు తమ అధ్యయనానికి శ్రీసిటీని ఎంచుకోవడం తమకు గర్వకారణమన్నారు. మా అనుభవాలను వారితో పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు.పర్యటనలో భాగంగా ట్రైనీ ఐఏఎస్ లు శ్రీసిటీ పరిసరాలు చుట్టిచూడడంతో పాటు భారత్ ఎఫ్ఐహెచ్ (ఫాక్స్కాన్), ఆల్స్టోమ్ పరిశ్రమలను సందర్శించారు. శ్రీసిటీ అధికారులతో చర్చల సందర్భంగా శ్రీసిటీకి సంబంధించిన వివిధ అంశాలపై ఆరా తీశారు.

పార్టీలకు అతీతంగా ఓడురు సుందరారామిరెడ్డికి ఘనంగా నివాళులు



విశాలాంధ్ర- తిరుపతి: వైసిపి రాష్ట్ర ప్రధనకార్యదర్శి ఓడురు గిరిధర్ రెడ్డి తండ్రి వైసిపి సీనియర్ నేత సుందరారామి రెడ్డిఅనారోగ్యంతో బాధపడుతు, గురువారం నెల్లూరు నగరంలో ఓ ప్రముఖవైద్యశాలనందు చికిత్సపొందుతూ మృతిచెందారు. ప్రజల సందర్శనార్థం నాయుడుపేటలో ఆయన నివాసం వద్ద ఆయన పార్థివదేహని తరలించారు.ఈ సందర్భంగా ఆయన పార్థిదేహనికి పార్టీ లకు అతీతంగాఅన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, పూలదండలువేసి, నివాళులు అర్పించారు. తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తి స్థానిక శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, సూళ్లూరుపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు సుధీర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి,మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రమణ్యం విచ్చేసి నివాళులు అర్పించారు.సుందరరామిరెడ్డి కుమారులైన ఓడురు గిరిధర్ రెడ్డి, మురళిరెడ్డిలను నాయకులు పరామర్శించారు.రేపు ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నరు.ఓడూరు సుందరరామిరెడ్డి ఆకస్మిక మరణానికి చింతిస్తూ, గురువారం సూళ్లూరుపేట మండలం, మన్నారుపోలూరు సచివాలయ పరిధిలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం అను కార్యక్రమమును సూళ్లూరుపేట శాసనసభ్యులు శ్రీ కిలివేటి సంజీవయ్య గారు నిలిపివేస్తూ. శ్రీ ఓడూరు సుందర్ రామిరెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

భారతదేశ భవిషత్తు యువత చేతుల్లోనే ఉంది : సుకృతనంద

శ్రీ రామ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం



విశాలాంధ్ర - రేణిగుంట : భారతదేశ భవిషత్తు యువత చేతుల్లోనే ఉందని వివేకానందుని రచనలు ని చదివితే అర్థం అవుతుందని తిరుపతి రామకృష్ణ మిషన్ సెక్రటరీ స్వామి సుకృతనంద తెలిపారు. రేణిగుంట మండలం కరకంబాడీ - తిరుపతి రహదారిలో వున్నశ్రీ రామ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా ముఖ్య వ్యాఖ్యాత గా తిరుపతి రామకృష్ణ మిషన్ సెక్రటరీ స్వామి సుకృతనంద హాజరై విద్యార్థులకు పై విదంగా తెలిపారు. శ్రీ రామ కళాశాలలో జాతీయ సేవ విభాగం మరియు ఇనిస్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి సుకృతనంద మాట్లాడుతూ భారతీయ భవిషత్తు యువత చేతుల్లోనే ఉందని,వివేకానంద చూపిన మార్గం లో నడవాలి మరియు వివేకానందుని రచనలను చదివితే యువత మరియు ఈ దేశ భవిష్యత్తు కు వారి బాధ్యత అర్థం అవుతుందని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్. వాసు మాట్లాడుతూ పిలిచిన వెంటనే కార్యక్రమం కు విచ్చేసి విద్యార్థులకు మంచి విషయాలు చెప్పిన స్వామి కి కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ.మన్నెం.రామిరెడ్డి, డైరెక్టర్స్ మన్నెం. రామసుబ్బా రెడ్డి, మన్నెం. అరవింద్ కుమార్ రెడ్డి , ప్రిన్సిపాల్ డా.కె. జయచంద్ర, జాతీయ సేవ విభాగం కన్వీనర్ యెస్. చక్రీ శ్రీధర్ , ప్రోగ్రాం కన్వీనర్ జమీల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో రెక్టార్ పదవిని దళితులకు కేటాయించాలి

-వైఎస్ఆర్ విద్యార్థి విభాగం డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి ఎస్వీయూ : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఇటీవల ఖాళీ అయిన రెక్టార్ పదవిని దళితులకు కేటాయించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కళలు కన్న సామాజిక న్యాయాన్ని బలపరచాలని వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నాయకులు వర్సిటి అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు యూనివర్సిటీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి, పాలకమండలి సభ్యులను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు దళితుల అభివృద్ధి కోసమే పరితప్పిస్తున్నారని, ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాల వారికి న్యాయం చేయాలని అధికారులకు సూచిస్తూనే వున్నారని తెలిపారు. ఇదే క్రమంలో విశ్వవిద్యాలయాల్లో కూడా సామాజిక న్యాయం పాటించాలని ఉపకులపతులకు సూచించియున్నారని చెప్పారు. కానీ సిఎం జగన్ ఆశించిన విధంగా కాకుండా గతంలో ఎస్వీయూలో దళితులకు అన్యాయం చేస్తూ రెక్టాక్ పదవిని అగ్రవర్ణాలకు కేటాయించారని ఆరోపించారు. ఆ సమయంలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం తరపున ఆందోళనలు చేపడితే ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి తదిపరి అవకాశం దళితులకు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీ మేరకు ఇప్పుడు ఖాళీ అయిన రెక్టార్ పదవిని దళితులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా రెక్టార్ పదవి ఖాళీయై సుమారు 12 రోజులు గడుస్తున్నప్పటికీ ఆ పదవిని భర్తీ చేయకపోవడంలో అంతర్యం ఏమిటో తెలియజేయాల్సిన బాధ్యత కూడా అధికారులపై వుందన్నారు. అధికారులు వెంటనే స్పందించి రెక్టార్ పదవిని దళితులకు కేటాయించే విధంగా నిర్ణయం తీసుకుని సిఎం జగన్ ఆశయాలను నిలబెట్టాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నరేష్, ముని, హేమ్చంద్, అక్బర్, చరణ్, గౌతమ్, చందు, పవన్, మోహన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని విశ్వగురువు స్థానంలో నిలపవలసిన బాధ్యత నేటి యువతదే

- బిజెపి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : దేశాన్ని విశ్వగురువు స్థానంలో నిలపవలసిన బాధ్యత నేటి యువతదేనని బిజెపి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఉన్న వివేకానంద విగ్రహం వద్ద సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ దేశంలోని యువతకు మార్గనిర్దేశం చేయడానికి పుట్టిన కారణజన్ముడు వివేకానంద గారని అన్నారు. యువత గమనానికి నాడు వారు వేసిన బీజాలు నేడు ఫలానందిస్తోందని ఈ ఒరవడిని కొనసాగించాల్సిన బాధ్యత నేటి యువతపైనే ఉందని అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్న ప్రస్తుత తరుణంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పిన విధంగా వచ్చే 25 సంవత్సరాలను అమృతకాలంగా పరిగణించి దేశాన్ని విశ్వగురువు స్థానంలో నిలపవలసిన బాధ్యత ఒక్క యువతపైనే ఉందని అన్నారు. కాబట్టి, నేటి యువత అంతా కూడా ఈ బాధ్యతను మనసులో ఉంచుకొని దేశం కోసం కృషి చేయవలసిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న యువతకు చంద్రప్ప దిశానిర్దేశం చేశారు. అనంతరం సామాజిక సమరసత వేదిక సభ్యులు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆలయ బోర్డు ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు, డిఎస్పీ విశ్వనాథ్, సీఐ అజయ్ కుమార్, బాలసుబ్రమణ్యం, శంకరయ్య, వ్యవసాయ అధికారి సూర్య ప్రకాష్, చిలకా రంగయ్య, పిళ్ళారి బత్తినయ్య , సామాజిక సమరసత వేదిక సభ్యులు సురేష్, సుబ్రహ్మణ్యం రెడ్డి, హరిబాబు,హేమ కుమార్, శ్రీనివాసరావు, దొర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏపిఆర్ సెట్ -2023 కన్వీనర్గా ఆచార్య దేవప్రసాద్ రాజు

విశాలాంధ్ర -తిరుపతి ఎస్వీయూ: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర విభాగం అధ్యాపకులు ఆచార్య బి. దేవప్రసాద్ రాజు ఏపిఆర్ సెట్ -2023 కన్వీనర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నియామక ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రతి సంవత్సరం నిర్వహించే రీసెట్ బాధ్యతలను 2023 సంవత్సరానికి గాను శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి అప్పగించింది. ఈ సెట్ ను నిర్వహించే కన్వీనర్ బాధ్యతలను ఎస్వీయూ భౌతికశాస్త్ర విభాగం అధ్యాపకులు ఆచార్య దేవప్రసాద్ రాజుకు అప్పగిస్తూ నియామక పత్రం జారీచేసింది. సదరు నియామక పత్రాన్ని ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఓ. మహమ్మద్ హుస్సేన్ గురువారం ఉపకులపతి కార్యాలయంలో ఆచార్య దేవప్రసాద్ రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి మాట్లాడుతూ పరీక్ష నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. రీసెట్ - 2023 నిర్వహణాబాధ్యతలు ఎస్వీయూకు అప్పగించిన ఉన్నత విద్యామండలికి కృతజ్ఞతలు తలియజేశారు. అనంతరం ఆచార్య దేవప్రసాద్ రాజు మాట్లాడుతూ ఏపిఆర్ సెట్ -2023 ని సమర్థవంతంగా నిర్వహించి విశ్వవిద్యాలయానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. తనకు కన్వీనర్ బాధ్యతలు అప్పగించిన విశ్వవిద్యాలయం అధికారులు, ఉన్నత విద్యామండలికి ఆచార్య దేవప్రసాద్ రాజు ధన్యవాదాలు తెలిపారు.

పెంచల ప్రసాద్కు డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ పరిశోధక విద్యార్థి మళ్ళా పెంచల ప్రసాద్ కు డాక్టరేట్ను ప్రదానం చేసినట్లు వర్సిటి పరీక్షల నియంత్రణ అధికారి ఎం. దామ్లా నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈయన అదే విభాగానికి చెందిన విశ్రాంత అధ్యాపకులు ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షణలో "వందేళ్ల కథకు వందనాలు - అనుశీలన" అనే అంశంపై పరిశోధనా గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినందుకు డాక్టరేట్ను ప్రకటించినట్లు ఆయన పేర్కొన్నారు. పెంచల ప్రసాద్ అనేక పరిశోధనా వ్యాసాలను వివిధ ప్రతికల్లో ప్రచురించారు. పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని పరిశోధనా ప్రతాలను సమర్పించారు. పెంచల ప్రసాద్ డాక్టరేట్ లభించడం పట్ల పలువురు అధ్యాపకులు, పరిశోధకులు అభినందనలు తెలిపారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : స్వామి వివేకానంద జయంతిసందర్భంగా గూడూరు జనసేన పార్టీ కార్యాలయం లో జనసేన విద్యార్థి విభాగం భగత్ సింగ్ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో వివేకానంద చిత్రపటనికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది .పై కార్యక్రమంలో భగత్ సింగ్ స్టూడెంట్ యూనియన్ సభ్యులు విశ్వ,శివప్రసాద్, పెంచలయ్య, వసంత్, హేమంత్, మణి, పూర్ణ తదితరులు పాల్గొ న్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో : స్థానిక కేశవ నిలయంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘన oగా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ కార్తీక్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశ యాలకు అనుగుణంగా యువత నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలి

- నెల్లూరు నగర మేయర్ స్రవంతి

విశాలాంధ్ర - గూడూరు : మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ నేటి తరానికి వాటి విలువలను తెలియజేసే విధంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు కళాశాల యాజమాన్యం ఏర్పాటు చేయడం అభినందనీయమని నెల్లూరు కార్పొరేషన్ మేయర్ స్రవంతి తెలిపారు. గూడూరు పట్టణ పరిధిలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు వేశారు. పొంగళ్ళు పొంగించారు. సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధనుంజయ, వివిధ శాఖల హెచ్ఓడీలు ఏఓ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా స్వామి వివేకానందుల వారి 160వ జన్మదినోత్సవం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీ విద్యాప్రకాశానందగిరి ఆర్ట్స్ (ఎస్వీ) కళాశాల శ్రీకాళహస్తి పట్టణంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం చరిత్ర ఉప ఆచార్యులు డాక్టర్ మాకల దీన దయాల్ నేతృత్వంలో పూజ్య స్వామి వివేకానందుల వారి 160వ జన్మదినోత్సవం అంగరంగ వైభవముగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా శుఖ బ్రహ్మ ఆశ్రమము స్వామీజీ సర్వాత్మ ఆనందగిరి వారు హాజరై స్వామి వివేకానందుల వారి విగ్రహానికి మరియు విద్యాప్రకా శానందగిరి స్వాముల వారి విగ్రహానికి పూలమాలలు వేసి వారి అమూల్యమైన సందేశాన్ని యువతరానికి అందించారు. భారతదేశపు ఆధ్యాత్మిక ఆత్మ స్వామి వివేకానందల వారిని యువతరం బలపడాలని యువశక్తికి మించిన శక్తి ప్రపంచంలో లేదని, యువత ఉక్కు నరాలు ఇనుప కండరాలు సదృశ్యవంతులు కావాలని, ఉన్నతమైన ఆలోచనలతో మహోన్నతమైన వ్యక్తులుగా రూపొందాలని, ఉత్తిష్ఠ ప్రాప్తివరాన్నిత మార్గంలో మమేకమై మహోదయముతో పేదలకు సేవ సహాయం చేయాలని విద్యార్థులకు బోధించారు. దీన దయాల్ మాట్లాడుతూ స్వామీజీ వారు నా జీవిత పరమార్ధానికి స్ఫూర్తినిచ్చిన వారని వారి ఆదర్శాలతో నేను ముందుకు వెళ్ళుతున్నానని పేర్కొంటూ అపజయాలను పట్టించుకోకుండా గొప్ప కృషితో ప్రయత్నం చేసినప్పుడు మహోన్నతమైన విజయాలు సాధించగలరని స్వామి వివేకానంద సందేశమని విద్యార్థులకు బోధించారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన వారు జొన్నికంటి సుబ్బారావు శ్రీకాళహస్తీశ్వర దేవస్థానము ట్రస్ట్ బోర్డు కమిటీ మెంబర్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సర్వాత్మ నందగిరి స్వాముల వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విశేష సంఖ్యలో విద్యార్థులు, పట్టణ ప్రముఖులు, మేధావులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్స్ఫోర్డ్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధి నందు గల ఆక్స్ఫోర్డ్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి భోగి మంటలు వెలిగించి పిల్లలతో పాటు గొబ్బి పాటలు పాడారు. పిల్లల మీద భోగి పళ్ళు పోసి, పిల్లలను దీవించారు. అనంతరం మాట్లాడుతూ సంక్రాంతి గొప్పదనం తెలియజేస్తూ సంక్రాంతిని రైతులకు పంటలు చేతికి వచ్చే సమయం కాబట్టి భోగ భాగ్యాలతో అప్పటికి అలాగే ఉంచమని కోరుకుంటారని తెలిపారు. పిల్లలకు, ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపల్ అనిల్, ఇన్ఛార్జి ప్రశాంతి, సత్యవతి, శివశంకర్, నవీన్, వెంకటేష్, ముబీషిర, పద్మజ, బేగమ్, రుక్సాన, కవిత, స్వాతి, శ్రీలత, శ్రీలక్ష్మీ, సారిక, శశి, డాన్స్మాస్టర్ జాని తదితరులు పాల్గొన్నారు.

విశ్వం స్కూల్లో ఘనంగా టూరిజం క్లబ్ ఏర్పాటుకు శ్రీకారం



విశాలాంధ్ర - తిరుపతి: యువ టూరిజం క్లబ్ మరియు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు అని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలోని పిల్లలను క్లబ్ లాగా ఏర్పాటుచేసి పిల్లలకు టూరిజం యొక్క ఆవస్యక్త తో పాటు ప్రాముఖ్యతను తెలియపరచడం కొరకు మరియు జాతీయ సమైక్యతను పెంపొందించడానికి భారత ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా జీవకోన లోని విశ్వం హై స్కూల్ లో ఘనంగా "టూరిజం క్లబ్ "ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం లో విశ్వం విద్యా సంస్థల అధినేత డాఎంఎస్.విశ్వ నాథ్ రెడ్డి, టూరిజం హబ్ తిరుపతి రీజనల్ డైరెక్టర్ డాఎంరమణ ప్రసాద్,తిరుపతి టూరిజం శాఖ డిప్యూటీ మేనేజర్ పుష్ప రాజేష్,విశ్వం స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి. సి.సుబ్రమణ్యం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కమిటీ సభ్యులుగా వెంకటరమణయ్య

విశాలాంధ్ర - గూడూరు : తిరుపతి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నన్నూరు వెంకట రమణయ్య నియమితులయ్యారు. గతంలో మానిటరింగ్ కమిటీలో సభ్యులుగా ఉన్న దాసరి వెంకటేశ్వర్లుపై గూడూరు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయి ఉన్నట్లు నెల్లూరు వేదాయపాలెంకు చెందిన తాటిపత్రి రామారావు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డికి ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆ ఫిర్యాదును పరిశీలించి కేసు ఉన్నట్లు గుర్తించి దాసరి వెంకటేశ్వర్లు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ నుండి తొలగించి గూడూరు పట్టణం వీరారెడ్డిపల్లికి చెందిన నన్నూరు వెంకట రమణయ్యను తిరుపతి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయనకు పలువురు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

దబ్బర రాజేష్కు డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం పరిశోధక విద్యార్థి దబ్బర రాజేష్ కు డాక్టరేట్ను ప్రదానం చేసినట్లు వర్సిటి పరీక్షల నియంత్రణ అధికారి ఎం. దామ్లా నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈయన అదే విభాగానికి చెందిన అధ్యాపకులు ఆచార్య పి. కుసుమ హరినాథ్ పర్యవేక్షణలో 'సోషియో హిస్టారికల్ పర్స్పెక్టివ్స్ ఇన్ ద నావెల్స్ ఆఫ్ కునాల్ బసు' అనే అంశంపై పరిశోధనా గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినందుకు డాక్టరేట్ను ప్రకటించినట్లు ఆయన పేర్కొన్నారు. రాజేష్ కు డాక్టరేట్ లభించడం పట్ల పలువురు అధ్యాపకులు, పరిశోధకులు అభినందనలు తెలిపారు.

ముక్కంటి సేవలో సినీ హీరో కార్తికేయ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం సినీ హీరో కార్తికేయ దంపతులు దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు సాధన మున్నా రాయల్ వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలె ఆలయ అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

సామాన్య భక్తులకు కేటాయించే గదుల అద్దె పెంచలేదు

విఐపిలు బస చేసే గదుల్లో సౌకర్యాలు పెంచి అద్దె వ్యత్యాసం లేకుండా చేశాం - టిటిడిపై దుష్ప్రచారాన్ని భక్తులు నమ్మకండి

- మీడియాతో టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే సామాన్య భక్తులు బస చేసే రూ.50, రూ.100 అద్దె గదులను రూ.120 కోట్లతో ఆధునీకరించినప్పటికి వీటి అద్దె ఏమాత్రం పెంచలేదని టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి స్పష్టం చేశారు. విఐపిల కోసం కేటాయించే గదుల్లో సౌకర్యాలు పెంచి, అద్దె వ్యత్యాసం లేకుండా చేసేందుకే నారాయణగిరి, ఎస్వీఆర్‌హెచ్, స్పెషల్ టైప్ విశ్రాంతి గృహాలను ఆధునీకరించి తగిన అద్దె నిర్ణయించామని తెలియజేశారు. అయితే సామాన్య భక్తులపై అధిక భారం మోపారని కొన్ని ప్రసార మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారాన్ని భక్తులు నమ్మవద్దని ఈవో విజ్ఞప్తి చేశారు. తిరుమల అన్నమయ్య భవనంలో గురువారం ఈవో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ తిరుమలలో మొత్తం 7500 గదులు ఉండగా వీటిలో సామాన్య భక్తుల కోసం రూ.50, రూ.100 అద్దెగల గదులు సుమారు 5 వేల వరకు ఉన్నాయని, ఇటీవల ఈ గదుల్లో గీజర్, ఫర్నీచర్, ఫ్లోరింగ్ తదితర ఆధునీకరణ పనులు చేపట్టామని తెలిపారు. వీటిని భక్తులకు అత్యంత సౌకర్యవంతంగా తీర్చిదిద్దామని, ఇందుకోసం విద్యుత్ చార్జీలు, ఇతర నిర్వహణ ఖర్చులకుగాను రోజుకు రూ.250/- వ్యయం అవుతోందని చెప్పారు. అలాగే సామాన్య భక్తుల కోసం రూ.100 కోట్లతో పిఏసి-5 నిర్మిస్తున్నట్టు తెలిపారు. విఐపిలకు కేటాయించే నారాయణగిరి-1, 2, 3, 4 విశ్రాంతి గృహాలు, ఎస్వీఆర్‌హెచ్, స్పెషల్ టైప్, వివిఆర్‌హెచ్ విశ్రాంతి గృహాల్లోని మొత్తం 170 గదులను గీజర్, ఎసి, ఉడెన్ కాట్, దివాన్ తదితర వసతులతో రూ.8 కోట్లతో ఆధునీకరించినట్టు ఈవో తెలిపారు. - ఆగమశాస్త్రం ప్రకారమే 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం : ఈవో వైష్ణవాలయాల్లో 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం కల్పించవచ్చని దేశవ్యాప్తంగా ఉన్న 32 మంది మఠాధిపతులు, పీఠాధిపతులు తెలియజేశారని, తద్వారా ఎక్కువ మంది భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకోగలిగారని తెలిపారు. అయితే, 10 రోజుల పాటు వైకుంఠ ద్వారం తెరిచి కమర్షియల్ చేశారని టిటిడి మాజీ ఛైర్మన్ ఆరోపించడం భావ్యం కాదన్నారు. అవసరమైతే మఠాధిపతులతోపాటు పండితుల కమిటీ సమర్పించిన నివేదికను కూడా వారికి పంపుతామని చెప్పారు.ఈ మీడియా సమావేశంలో జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్ కుమార్, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 జగదీశ్వర్‌రెడ్డి, రిసెప్షన్ డెప్యూటీ ఈవోలు హరీంద్రనాథ్, భాస్కర్ పాల్గొన్నారు. మీడియా సమావేశం అనంతరం ఈవో ఎస్ఎంసి, నారాయణగిరి విశ్రాంతి గృహాలు, స్పెషల్ టైప్ విశ్రాంతి గృహాల్లో ఆధునీకరించిన గదులను మీడియాకు చూపారు. అక్కడి సౌకర్యాల గురించి వారికి వివరించారు.

ఆరోగ్యకర జీవనానికి వ్యాయామం అవసరం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చిత్తూరు : ఆరోగ్యకర జీవనానికి వ్యాయామం ఎంతో అవసరమని, నగర ప్రజలకు ఆహ్లాదకర వాతావరణంతో పాటు, వ్యాయామం చేసుకోవడానికి అనువైన ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. నగరపాలక సంస్థ ఆధ్వ ర్యంలో రూ.30 లక్షల వ్యయంతో గంగినేని చెరువు పార్కులో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్, చిన్న పిల్లల ఆట వస్తువులను గురువారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగర మేయర్ ఎస్.అముద, నగర కమిషనర్ డా. జె అరుణ, డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నగర ప్రజలకు ఆహ్లాదకర వాతావరణ కల్పించడంలో భాగంగా నగరంలోని గంగినేని చెరువు పార్కు, గాంధీ విగ్రహం కూడలి, ఎమ్మెస్సార్ సర్కిల్, కట్టమంచి చెరువు ప్రాంతాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గంగినేని చెరువు పార్కులో పిల్లలు, పెద్దలు కలిసి వ్యాయామం చేసుకోవడానికి వీలుగా ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చిన్నారుల్లో శారీరక వికాసానికి తోడ్పడేలా పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంగినేని చెరువులో బోటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు ఓపెన్ జిమ్ యంత్రాలపై కాసేపు వ్యాయామం చేశారు. పార్కులోని ఊయల్లో ఊగారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఇందు,చల్లముత్తు, కో ఆప్షన్ సభ్యులు, కిరణ్ కుమార్, స్థానిక నాయకులు, ఎంఈ ధనలక్ష్మీ, ఎంహెచ్వో డా.లోకేష్, నగరపాలక అధికారులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు ఆపండి : ఎస్పీకి వినతిపత్రం ఇచ్చిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు జిల్లాలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తల అక్రమ అరెస్టులను ఆపాలని చిత్తూరు జిల్లా ఎస్ పి రిశాంత్ రెడ్డి కి గురువారం టీడీపీ శ్రేణులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారికిషోర్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ జిల్లాలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అక్రమంగా అరెస్ట్ చేయడంతో పాటు నిర్బంధిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డాడు .టీడీపీ కార్యకర్తల పై పోలీసులు కేసునమోదు చేయడం పోలీసులకు తగదని అన్నారు.ఏకంగా సెక్షన్ 307 కేసులు పెట్టి ఆపై ఎఫ్ ఐ ఆర్ లో నిందితుల జాబితాలో ఇతరులు అని పేర్కొనడం ప్రతి కేసులో జరుగుతుందని ఇది సబబు కాదన్నారు.మొన్న మాచర్ల, నిన్న కుప్పం, నేడు పుంగనూరు టీడీపీ కార్యకర్తల పై అక్రమ కేసులు పెట్టి ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అన్నారు .వైసీపీ నాయకులు అధికారం ఉందని విర్ర వీగితే ప్రజలు సరిగ్గా సమాధానం చెప్తారన్నారు. పుంగనూరు నియోజవర్గంలో మంత్రి రామచంద్రారెడ్డికి ఓటమి భయం పట్టుకుందని అందుకే నియోజకవర్గంలో అరాచకాలు సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో నిజాయితీగా ఎన్నికలు జరిగితే మంత్రి ఓటమి ఖాయమన్నారు.అధికారం ఎవ్వరికీ శాశ్వతం కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవుపలికారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా టీడీపీ నాయకులు,పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి అమర నాద రెడ్డి, ఎమ్మెల్సీ దొర బాబు. చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ టీడిపి ఇన్చార్జ్ పులివర్తి నాని, చల్లా రామచంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శంకర్‌యాదవ్, సుగుణమ్మ, దొమ్మలపాటి రమేష్, బొజ్జల సుధీర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

యువతకి స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద : ఎమ్మెల్సీ భరత్

విశాలాంధ్ర - కుప్పం : స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకుని యువజన దినోత్సవం ను ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో గుడిపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్వామీ వివేకా నంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ మాట్లా డుతూ రామకృష్ణ మఠాన్ని స్థాపించి దాని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని. ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసు లోనే మరణించినా... అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984 లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించిండం చాలా హర్షించదగ్గ విషయం. విదేశ ప్రజల అభిమానాన్ని, మన్నలను చూరగొన్న గొప్ప వ్యక్తి, భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని, యువత ఆయన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఎమ్మెల్సీ భరత్ కుప్పం నియోజకర్గ యువతను కోరారు.

నియోజకవర్గ మహిళలందరికీ ఎల్లప్పుడు అండగా నిలుస్తా : ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - కుప్పం: కుప్పం నియోజకవర్గం పరిధిలోని మహిళా ఉద్యోగులకు అందరికీ చిత్తూరు జిల్లా శాసన మండలి సభ్యులు కే.ఆర్.జే భరత్ సంక్రాంతి కానుకలు అందించారు. ఈ సందర్భంగా గుడిపల్లి మండల సచివాలయ మహిళా ఉద్యోగులు, మహిళా వాలంటీర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏ.ఎన్.ఎం లు, అశావర్కర్లు, అంగన్ వాడి ఆయాలు, టీచర్లు, సూపర్ వైజర్లు, మహిళా గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డ్ లు. వై. యస్. ఆర్. క్రాంతి పథకం మహిళా ఉద్యోగులు, మహిళా సంఘమిత్రలు పాఠశాలలలో మధ్యాహ్న భోజన అయా మహిళలు, మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం శాకలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు అందరికీ సంక్రాంతి కానుక అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ సమాజం లో పురుషులతో సమానంగా మహిళలు సైతం అన్ని రంగాల్లో ముందంజలో రాణిస్తున్నారని, వారిని ఏ ఒక్క శాతం కూడా తక్కువ చేసి చూడకూడదని, ఈ ప్రపంచ మానవ మనుగడకు కారణం మహిళలే. వైఎస్ఆర్సిపి పార్టీ ఈరోజు అధికారంలో ఉండడానికి ప్రధాన కారకులు మహిళలు అని అన్నారు. మహిళలను వారి ప్రాముఖ్యతను గుర్తించేందుకే ఈ సంక్రాంతి కానుకను మహిళా ఉద్యోగులకు అందించడం జరిగిందని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి గోపి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ రామకృష్ణ, కొకన్వీనర్ రామ్మూర్తి, సింగిల్ విండో చైర్మన్ కృష్ణమూర్తి, మాజీ సింగిల్ విండో చైర్మన్ నాగభూషణం, ఎంపీటీసీలు, సర్పంచులు , ఎంపిడిఓ, ఎం.ఈ.ఓ, అన్ని శాఖల మహిళా ఉద్యోగులు, వైకాపా నేతలు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీతోనే గ్రామీణ రోడ్లకు మహర్దశ

విశాలాంధ్ర - కార్వేటినగరం: వైఎస్సార్సీపీ ప్రభుత్వం తోనే గ్రామీణ రోడ్లకు మహర్దశ వచ్చిందని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. గురువారం శెట్టిగుంట ఎస్టీ కాలనీకి ఏర్పాటు చేసిన గ్రావెల్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి చొరవతో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలు వంద శాతం పూర్తి అయిందన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత ఒక్క సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. గతంలో ప్రభుత్వ అధికారులు మండల కేంద్రాలకే పరిమిత మయ్యారని నేడు గ్రామీణ ప్రాంతాల్లో ఉంటూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ పరిష్కస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణాలు చేపడుతున్న సచివాలయాలు, ఆర్బీకేలు, వైఎస్సార్ హెల్త్ సెంటర్లను వేగవంతంగా నిర్మాణాలు పూర్తి చేసి ఉగాది నాటికి ప్రజల వద్ద పాలన ఉండే విధంగా చూడాలను ఆదేశించారు. ఈ క్రమంలో భాగంగా క త్తెరపల్లి, ఆళత్తూరు, ఈడిగపల్లి వద్ద 'నిర్మాణ దశలో ఉన్న సచివాలయాలు, వెల్నెస్ సెంటర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ధనంజయవర్మ, సర్పంచ్లు సుందర్రాజ్. సర్వేశ్వర్, ఉప సర్పంచ్ కుప్పయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాదరెడ్డి, పురంధర్, ఢిల్లీ, దామురెడ్డి, ఎంపీడీవో మోహన మురళీ పలువురు నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

"నరేన్ ఫౌండేషన్ " వారి ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - చౌడేపల్లి : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా "నరేన్ ఫౌండేషన్" వారు చౌడే పల్లి బస్టాండు నందు జాతీయ యువజన దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులైన డా. సురేంద్ర బాబు గారు మాట్లాడుతూ యువత స్వామి వివేకా నందుని స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. యువజన నాయకులు యం. ప్రదీప్ రాజు గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలని కోరుతూ గత మూడు సంవత్సరాలుగా నరేన్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న విద్య మరియు వైద్య పరమైన సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ సందర్భంగా నరేన్ ఫౌండేషన్ అధ్యక్షులు జి. తులసీరామ్ గారు మాట్లాడుతూ మండలంలోని ఉన్నత పాఠశాలల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు నగదు పురస్కారాలు అందిస్తామని తెలిపారు. అంతే కాకుండా ప్రజలకు నిరంతర వైద్య సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫౌండేషన్ వారు చౌడేపల్లి పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు షాపుల్లో స్వీట్ బాక్సులు మరియు వివేకానందుని గురించిన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి జి. నరేష్ బాబు, ఉపాధ్యక్షులు రవీంద్ర బాబు, కార్యదర్శి ఎ. సుబ్రమణ్యం, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు ఉత్తరాది హరిప్రసాద్, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, బ్యాంక్ రెడ్డెప్ప, కొత్తపల్లి మణి, మోహన్ కుమార్, సహదేవ, దేవేంద్ర, షేరు, ఈశ్వర్, పవన్, రాము, గిరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానందను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి: జెసి

విశాలాంధ్ర - చిత్తూరు: స్వామి వివేకానంద జీవితం ఆదర్శంగా తీసుకొని వున్న అవకాశాలను అంది పుచ్చుకొని దేశ సమగ్రతకు పాటు పడాలని జాయింట్ కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ అన్నారు.స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించే యువజన దినోత్సవం ను డి అర్ డి ఏ ,యువజన సర్వీసుల శాఖ అధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతిని వెలిగించి స్వామి వివేకానంద చిత్ర వటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అతి చిన్న వయస్సులోనే స్వామి వివేకానంద ప్రపంచ స్థాయిలో పర్యటించి భారత ఔన్నత్యాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అన్నారు.ఆయన సిద్దాంతాలు యువతకు ఆదర్శం కావాలి అన్నారు.మన యువత ఏవిధంగా నడుచుకుంటే దేశం ముందుకు వెలుతుందనిచెప్పడమేగాక అచరించిప్రపంచ దేశాలలో చాటిచెప్పిన వ్యక్తి అన్నారు. 15 నుంచి 35 సంవత్సరాల యువతలో ఆయన కలిగించిన స్ఫూర్తి మరువలే నిదని అన్నారు.రామకృష్ణ మఠం ద్వారా ఆయన అందించిన సేవలు విలువైనవి అన్నారు.యువత సమాజానికి మంచి చేసేలా స్వామి వివేకానంద ప్రవచనాలను స్ఫూర్తిగా తీసుకొని నడవాలని అన్నారు. వున్న వనరులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథం వైపు నడిచినపుడే ఆయన ఆదర్శాలను పాటించి నట్లు అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డి అర్ ఒ ఎన్.రాజశేఖర్,డి అర్ డి ఎ పి డి తులసి,నెహ్రూ యువకేంద్రము కో ఆర్డినేటర్ ప్రదీప్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు పోటీలలో గెలుపొందిన యువతకు ప్రైజులు పంచి పెట్టారు.

జోరుగా భూ రి సర్వే

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండలంలో భూ సర్వే జోరు అందుకుంది ఇందులో భాగంగా గురువారం నాడు ఆంబోదరపల్లి రెవిన్యూలో రెవెన్యూ సిబ్బంది భూ సర్వే చేస్తూ రైతుల భూములను రైతులకు చూపిస్తూ హద్దులను పరిశీలించారు అదేవిధంగా వారు మాట్లాడుతూ ఎవరైనా భూమికి సంబంధించి మరణించి ఉంటే వారి వారసులు తగిన ఆధారాలు రెవిన్యూ సిబ్బందికి అందజేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో సర్వేర్ సోము. నవీన్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సమాచార హక్కు క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండలంలో గురువారం నాడు తాసిల్దార్ ఇన్బ నాదన్ ఎంపీడీవో శ్రీదేవి ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు బండి పట్టాభి రెడ్డి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ కుమార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు కావలసిన సమాచారాన్ని సులభంగా తెలుసుకోవచ్చును అన్నారు అదేవిధంగా నియోజకవర్గాల వారీగా సభలు పెట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు ఈ చట్టం ద్వారా ప్రభుత్వపరంగా అమలయ్యే ప్రతి పని గురించి ప్రజలు తెలుసుకోవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రధాతని కుమ్మరి శాలివాహన జిల్లా సంక్షేమ కమిటీ సభ్యులు చీమలమర్రి గురుస్వామి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు మినీ గ్రంథాలయంలో గురువారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రేమించి, దేశ ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద అని అన్నారు. ఆయన చేసిన సేవలు గుర్తించి భారత ప్రభుత్వం 1984లో స్వామి వివేకానంద జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించిందని అన్నారు. స్వామి వివేకానంద ఆశయాలను ప్రతి ఒక్కరు నెరవేర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి హబీబ్ ,ఫయాజ్, కన్నయ్య నాయుడు , రెడ్డి శేఖర్ నాయుడు, వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

దాతల సేవలు అభినందనీయం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: ప్రయాణికుల కోసం దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని కల్లూరు సీఐ ఆశీర్వాదం అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు నాలుగు రోడ్ల కూడలిలో ప్రయాణికుల సౌకర్యార్థం రిటైర్డ్ టీచర్ రామ్మోహన్ రెడ్డి బల్ల లను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవి ప్రకాష్ రెడ్డి, కాణిపాకం ఆలయ కమిటీ సభ్యులు మువ్వల నరసింహులు శెట్టి, మాజీ ఎంపిటిసి మునీర్ ఖాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు లో నూతనంగా నిర్మిస్తున్న జడ్పీ గెస్ట్ హౌస్ భవన నిర్మాణాన్ని గురువారం జెడ్పి సీఈవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని, పనులలో జాప్యం వద్దని అన్నారు. భవన నిర్మాణాన్ని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. సీఈఓ వెంట మంత్రి పెద్దిరెడ్డి పీఏ మురళీ కృష్ణ రెడ్డి, కార్యదర్శి యుగంధర్, వైసిపి నాయకులు షౌకత్ ఉన్నారు.

వైభవంగా లక్ష్మీనారాయణ స్వామిలకు కల్యాణోత్సవం

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు : మండలంలోని వేపంజేరి గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నారాయణ స్వామిలకు కల్యాణోత్సవం పూజలను వైభవంగానిర్వహించారు. గురువారం ఉదయం ఆలయంలో ఆలయ మూలవిరాట్టులోని స్వామి, అమ్మవారికి అభిషేకం పూజలను చేశారు. ఈపూజలకు చిత్తూరు నగరానికి చెందిన ఉభయదారులుగా మునిలక్ష్మి, నారాయణస్వామి దంపతులు, నిరంజన్ లు వ్యవహరించారు. అనంతరం ఆ ముగ్గురికి పట్టు వస్త్రాలతో సన్మానం చేసి, స్వామివారి ప్రసాదం తో పాటు చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ నల్లా వెంకటేష్ రెడ్డి, పలువురు అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

16 ఎర్రచందనం వేర్లు స్వాధీనం

: ఒకరి అరెస్టు

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి సమీపంలోని పాపానాయుడు పేట వద్ద వేర్లతో పెకిలించిన 16 ఎర్రచందనం మొద్దులు అక్రమ రవాణా చేస్తుండగా, టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకుని, ఒకరిని అరెస్టు చేశారు. కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ కే.చక్రవర్తి సూచనలతో కడప ఆర్ ఐ ఎం. చిరంజీవులు, ఆర్ఎస్ఐ నరేష్ టీమ్ బుధవారం తిరుపతి జిల్లా ఏర్పేడు నుంచి కేవీబీపురం వైపు కూంబింగ్ చేపట్టారు. గురువారం ఉదయం తిరుపతి రేంజి పాపానాయుడు పేట బీట్ పరిధిలోని చెల్లూరు పరిధిలోని ఇరగలప్ప స్వామి ఆలయం వద్ద కొందరు వ్యక్తులు కనిపించారు. టాస్క్ ఫోర్సు సిబ్బంది సమీపించే సరికి పారిపోయే ప్రయత్నం చేశారు. వారిలో ఒకరు పట్టుబడ్డారు. అతనిని చెల్లూరు పోస్టు గుల్లకండ్రిగ గ్రామానికి చెందిన ఆవులూరి పద్మనాభం (41)గా గుర్తించారు. అతనిని అరెస్టు చేసి సమీపంలో ఉన్న 16 ఎర్రచందనం వేరు మొద్దులను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేసి సీఐ చంద్రశేఖర్ దర్యాప్తు చేస్తున్నారు.

ఆడబిడ్డను ఆదిశక్తిగాభావించి గౌరవించిన వివేకానందుడు ఆదర్శనీయుడు

- అబ్బూరి తాతయ్య నాయుడు

విశాలాంధ్ర- పలమనేరు : ఆడబిడ్డను ఆదిశక్తిగా భావించి గౌరవించిన వివేకానందుడు అందరికీ ఆదర్శనీయుడని పట్టణ భారతీయజనతా పార్టీ అధ్యక్షులు అబ్బూరి తాతయ్య నాయుడు అన్నారు.గురువారం పట్టణ సమీపంలోని శ్రీకృష్ణపిరమిడ్ ధ్యానకేంద్రంలో ప్రపంచ మేధావి వివేకానంద స్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం తాతయ్య నాయుడు మాట్లాడుతూ.. భారతదేశ సంస్కృతి సంప్రదాయం మన గోవు భారతదేశ స్త్రీల గొప్పతనాన్ని చికాగో నగరంలోని మహాసభ నందు వివరించిభారతదేశం గొప్పతనాన్ని ప్రపంచానికి గొప్పగా చాటి చెప్పి దేశప్రగతిని పెంపొందించిన వివేకానందస్వామిని అందరూ గుర్తుపెట్టుకోవాలని అన్నారు.భారతదేశ అభివృద్ధి యువత చేతుల్లో ఉందని యువత మంచి నడవడికపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని స్వాతంత్ర్యము సంపాదించడం యువత భాగస్వామ్యంతోనే సాధ్యమని వివేకానందస్వామి గట్టిగా చెప్పారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి హేమంత్, ప్రభాకర్ రాజు,సత్యప్రకాష్,పూసల రవి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

విశాలాంధ్ర- పలమనేరు : నేటి యువతకు ఆదర్శంగా తీసుకోవలసిన మహా మనిషి స్వామి వివేకానంద అని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తుల సి నాదం నాయుడు అన్నారు.గురువారం స్వామి వివేకానంద 160 వ జయంతి సందర్భంగా స్థానిక కళామ ందిరంలో ఘనంగా నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత సరైన మార్గంలో నడవడానికివివేకానందుని సందే శాలు సూక్తులు రచనలు ఎంతగానో దోహదపడతాయన్నారు.వివేకానంద చెప్పినట్లు డబ్బులు లేని వాడి కంటే ఆశయం లక్ష్యం లేనివాడే నిజమైన పేదవాడు అనే సూక్తిని మనం ఎప్పుడూ మననం చేసుకుంటూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుమూర్తి, శివ శంకర్ రెడ్డి, చంద్రశేఖరయ్య, నీలిమ, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

బలిజ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- పలమనేరు : స్థానిక పి జె సి కళ్యాణ మం డపం వద్ద గురువారం బలిజ అభ్యుదయ సేవా సంఘం 2023 క్యాలెండర్ ను గౌరవ అధ్యక్షులు డిసిసి సుధాకర్, అధ్యక్ష కార్యదర్శులు పి జె సి బాబు, కిరణ్ కుమార్, ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవ త్సరం కూడా క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శంకర, మనోహర్, సుబ్బ నాగయ్య, నరేష్, రవి, చెంచు రెడ్డి, శ్యామ్, కోటి,కిషోర్, హరీష్, వెంకటేష్, మునిరాజ, హేమగిరి, జనార్ధన్, నక్కరామచంద్రయ్య,శివకుమార్,సిద్దయ్య, జీవా, సుబ్రహ్మణ్యం, శ్రీధర్, వాసు,హేమంత్, గణేష్‌పాల్గొన్నారు.

నారా లోకేష్ యువగలం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కుమారుడు మాజీ మంత్రివర్యులు నారా లోకేష్ ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభించు యువగళం పాదయాత్ర పోస్టర్లను మదనపల్లి నందు రాష్ట్ర తెలుగు యువతఅధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా శ్రీరామ్ చిన్నబాబు మాట్లాడుతూ నారా లోకేష్ బాబు చేపట్టు నాలుగు వేల కిలోమీటర్ల పాదయాత్రలో సామాన్యులు పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పుంగనూరు టిడిపి నాయకులు రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం రాజు రాజంపేట ఆర్గనైజింగ్ కార్యదర్శి హయూబ్ ఖాన్ పుంగనూరు మండల ప్రధాన కార్యదర్శి మోపురి మోహన్ రెడ్డి మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ దేశాభి ప్రకాష్ యువ నాయకులు ఏమాద్రి నాగరాజా మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రక్తదానం ప్రాణదానంతో సమానమని విశ్రాంత ఉపాధ్యాయులు స్వర్ణమూర్తి అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని శ్రీకాళహస్తిలో యువతరం సేవా సమితి వారు గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వర్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తల్లిదండ్రులు జన్మనిస్తే... రక్తదానం పునర్జన్మనిస్తుందన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భముగా స్వచ్ఛందంగా రక్తదానం చేసే దాతలకు అభినందనలు తెలిపారు. రక్తదానం అనేది మానవత్వానికి నిదర్శనమన్నారు. ఇది సహచర మానవుల పట్ల ప్రేమను, దయను ప్రదర్శించే పవిత్రమైన కార్యక్రమం అన్నారు. ఇక డాక్టర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ఇప్పుడున్న పరిస్థితుల్లో రక్తం రోగులకు చాలా అవసరమన్నారు. ఇలాంటి సమయంలో యువతరం సేవాసమితి వారు కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, యువతరం సేవాసమితి సభ్యులు, ఎల్ ఐ సి ఉద్యోగులు, కజారియా పరిశ్రమ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ నిర్లక్ష్యం ... వృద్ధురాలకు తప్పని తిప్పలు

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యం మరోసారి బట్టబయలైంది. ఎముకల సర్జరీలలో వాడే ప్లేట్లను కూడా సమకూర్చుకోకుండా ఆపరేషన్ ప్రారంభించి , ఆ ప్లేట్లు లేవని ఆపరేషన్ ను ఆపేసిన ఘనత చిత్తూరు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్లకే చెల్లింది. యాదమరి మండలం దళవాయిపల్లికి చెందిన పుష్పమ్మ అనే వృద్ధురాలుబాత్రూం లో జారిపడి తొడ ఎముక విరిగింది. చిత్తూరు హాస్పిటల్ లో ఆపరేషన్ చేసుకుందామని వచ్చిన పుష్పమ్మను(62) ను ఎక్సరేలు, స్కానింగ్ లు ఇతరత్రా టెస్టులన్ని బయట ప్రైవేటుగా చేసుకోవాలని ప్రభుత్వ డాక్టర్లు ఆ వృద్ధురాల కుటుంబానికి సూచించారు. తీరా అన్ని టెస్ట్ లు తమ స్వంత ఖర్చు లతో బయట ప్రవేట్ క్లినిక్ లో చేయించాక ఆపరేషన్ ప్రారంభించారు డాక్టర్లు. ఆపరేషన్ మద్యలో ఉండగా తొడ ఎముకకు అమర్చాల్సిన ప్లేటు హాస్పిటల్ లో లేదని తెలియడంతో ఆపరేషన్ ను అర్ధాంతరంగా ఆపేసారు. మొదట అసలు విషయం పుష్పమ్మ కుమారుడి వద్ద నోరుజారిన డాక్టర్లు వెంటనే తేరుకొని పుష్పమ్మ ఆరోగ్యం నిలకడగా లేదని , ఆమె శరీరం సర్జరీకి సహకరించడం లేదని సినిమా కబుర్లు చెప్పి వేరే ప్రైవేటు ఆసుపత్రికి ఆమెను తరలించాలని సలహా ఇచ్చారు. వయసైన తన తల్లిని ఇలా ముప్ప తిప్పలు పెట్టి , ఇప్పుడు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్ళమనడం ప్రభుత్వ ఆసుపత్రి నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని పుష్పమ్మ కుమారుడు ఆవేదన చెందుతూ చేసేది లేక పుష్పమ్మను ప్రైవేటు హాస్పిటల్ కు తరలించాడు. ఈ అంశంపై విచారణకు ఆదేశించినట్లు వైద్యశాఖ ఉన్నతాధికారులు చెప్పి చేతులు దులుపుకున్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సులూరుపేట నియోజకవర్గ 2023 క్యాలెండర్ ను సులూరుపేట శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు కిలివేటి సంజీవయ్య గురువారం సూళ్లూరుపేట నియోజకవర్గంలోని మన్నార్ పోలూరు గ్రామం నందు విశాలాంధ్ర క్యాలెండర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సులూరుపేట నియోజకవర్గ ప్రజలకు అధికారులకు అనధికారులకు పట్టణ వ్యాపారస్తులకు ఉద్యోగస్తులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వీరితోపాటు రాష్ట్ర కృష్ణ బలిజ పూసల సంఘం చైర్మన్ కోలాభారతి, సులూరుపేట మున్సిపల్ కమిషనర్ దబ్బల శ్రీమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ ,కృష్ణ బలిజ పూసల సంఘం డైరెక్టర్ తుపాకుల ప్రసాద్, చెంగాలమ్మ దేవస్థానం మాజీ పాలక మండల సభ్యులు గోగులు తిరుపాలు ,సూళ్లూరుపేట మున్సిపల్ కౌన్సిలర్ పము జుల విజయలక్ష్మి, వైయస్సార్సీపీ పార్టీ పట్టణ అధ్యక్షులు కలత్తూరు శేఖర్ రెడ్డి ,మన్నారు వాటర్ అధినేత కృపాకర్ రెడ్డి, కౌన్సిలర్లు మహేష్, మునస్వామి, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఎఇ సురేష్ బాబు, మున్సిపల్ డి ఈ రాజేష్, సూళ్లూరుపేట సీఐ వెంకటేశ్వర్లురెడ్డి ,ఎస్సై రవిబాబు, మెప్మా సభ్యులు, విశాలాంధ్ర విలేకరులు ఎమ్మెస్ రెడ్డి, శ్రీనివాసులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో ప్రభుత్వం విఫలం

- ఏబీవీపీ

విశాలాంధ్ర - నాయుడుపేట రూరల్: మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫ లం అయిందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నాయుడుపేట నగరంలో గురువారం మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాగ్ కన్వీనర్ తడుకు చందు మాట్లాడుతూ మన రాష్ట్రంలో మాదకద్రవ్యాలు ఎక్కువగా విద్యార్థులను, యువతను చెడు వ్యస నాలకు గురి చేస్తున్నాయని, 2019 ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి అధికా రంలోకి వస్తే విద్యార్థులకు పెద్దపీట వేసి విద్యా ర్థుల జీవితాలకు పూలబాట వేస్తా అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా ర్థులు చెడు దారి పట్టడానికి ప్రధాన కారణమైన మాదకద్రవ్యాల కొనుగోలుపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా 7,49,761 కేజీల గంజాయి పట్టుబడితే మన రాష్ట్రంలో 2,00,058 కేజీల గంజాయి పట్టుబడడం గమనార్హం. మన రాష్ట్రంలో పాఠశాలలు, కళాశాలలను లక్ష్యంగా ఈ వ్యాపారం జోరుగా సాగుతోందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిద్ర మత్తు వీడి విద్యార్థుల జీవి తాలతో ఆడుకోవద్దు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేనిపక్షంలో విద్యార్థులను ఏకతాటిపైకి తీసుకువచ్చి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడు తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వైష్ణవి, నగర కార్యదర్శి బాలాజీ, మహిళా కన్వీనర్ మహేశ్వరి , భరత్!, వినయ్, గిరిధర్ ,విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 1 వెంటనే రద్దుచేయాలి

- ఏఐటీయూసీ

విశాలాంధ్ర- తిరుపతి : కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలి అంటూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏఐటీ యూసీ కల్లూరు జాన్ ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ ఒకటి ప్రకారం కార్మికులు ప్రజలు వారి హక్కులను ప్రజాస్వామ్య విధానంలో ప్రభుత్వానికి తెలియాలంటే నిరసనలు ర్యాలీలు చేపట్టడం సహజం భారత రాజ్యాంగ చట్ట ప్రకారం చట్టానికి వ్యతిరేకమైన విధానములమీద నిరసన తెలియజేయుచు అయితే స్వతంత్ర భారతదేశం కోసం పోరాటాల చేసిన స్వతంత్రోద్యమాలకు వ్యతిరేకంగా బ్రిటిష్ వారు 1861 చట్టం తీసుకొని వచ్చారు ఈరోజు అదే చట్టాన్ని కి సమానంగా జీవో నెంబర్ ఒకటి అని నేటి ప్రభుత్వం తీసుకొని వస్తుంది ఇది అమల్లో ఉంటే సమస్యలను కార్మిక చట్టాల వ్యతిరేక విధానాన్ని ఎలా బయటకు తీసుకొని రావాలని ఆయన అన్నారు ప్రభుత్వం ధర్నాలకి నిరసనలు తెలియజేయుటకు ప్రతి ప్రాంతంలో ఒక స్థలాన్ని కేటాయించాలి ఆందోళన కార్యక్రమాలు మరియు నిరసన కార్యక్రమాలు ఏమి చేయాలి అన్న ఇదే ప్లేస్ లో మాత్రమే చేయాలి అని స్థలాన్ని కేటాయించాలి ప్రభుత్వం అలా చేయకుండా జీవో నెంబర్ ఒకటి అని ఇచ్చి మీరు ధర్నాలు స్ట్రైకులు ర్యాలీలు చేయ కూడదని కార్మిక చట్టాలను మరియు ప్రజాస్వామ్య చట్టాలను తుంగలో తొక్కటం సరైన విధానం కాదని ఆయన మాట్లాడారు అనంతరం కార్మికుల నాయకులు కలిసి జీవో నెంబర్ ఒకటిని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా తగలబెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూని యన్ సహాయ కార్యదర్శి కోట నాగేశ్వరరావు. పులి రవి నాయకులు ఎం.మునిరాజా. ఎస్ నరేష్. ఏ.వెంకటేశ్వర్లు.ఎస్ సుబ్రహ్మణ్యం ఎస్ రంగ సుబ్బరాయులు చంద్రశేఖర్,చలపతి తదితరులు పాల్గొన్నారు.

ఆదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

- ప్రధమస్థానం సాధించిన గుమ్మళ్ళదిబ్బ

విశాలాంధ్ర-చిల్లకూరు : ఆదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుమ్మళ్ళదిబ్బ గ్రామంలో గత 15 రోజులుగా నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలలో 14 జట్లు పాల్గొన్నాయి. గురువారం జరిగిన తుది పోరులో గుమ్మళ్ళదిబ్బ జట్టుకు ప్రధమస్థానం లభించింది. ద్వితీయ స్థానంలో తమ్మినపట్నం జట్టు నిలిచింది. విజేతలకు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆదాని క్రిష్ణపట్నం పోర్టు కార్పోరేట్ వ్యవహారాలు అధిపతి జి. వేణుగోపాల్, ఆదాని ఫౌండేషన్ క్రిష్ణపట్నం సిఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజిత్ లు ట్రోఫీలు అందచేసారు. మానసిక వికాసానికి క్రీడలు మేలుచేస్తాయని , ఆరోగ్యానికి క్రీడలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మినపట్నం సర్పంచి సుబ్రహ్మణ్యం, ఫౌండేషన్ ప్రతినిధులు ఆర్.గోవింద్,రఫీ,మురళి,గ్రామకాపులు అంకయ్య , వేంకటేశ్వర్లు , గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

స్కిమ్స్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరిలో గల స్కిమ్స్ ఎంబీఏ, ఎంసీఏ కళాశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల కరస్పాండెంట్ మిద్దెల హరి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భోగిని వెలిగించి సం క్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గీతాదేవి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంజీఎం కళాశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజీఎం కళాశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల ఆవరణలో విద్యార్థులు, అధ్యాపకులు భోగి మంటలు వేశారు. అధ్యాపకులు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. పండుగలు తెలుగు సంస్కృతికి చిహ్నాలని వారు చెప్పారు. ఈ సాంప్రదాయాలను భావి తరాలకు అందివ్వాలని వారు సూచించారు. ఈ వేడుకలు కళాశాల డైరెక్టరు గుడ్లూరు మయూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వీఎస్ రత్నం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటేరులో మిన్నంటిన సంక్రాంతి సంబరాలు

- సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి

విశాలాంధ్ర - తిరుపతి :తిరుపతి రూరల్ మండలం ఓటర్ గ్రామపం చాయతీలోనే గంగిరెడ్డుల కాలనీలో 2023 సంక్రాంతి సంబరాల వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నందుకు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఈ మురళి తెలిపారు. తిరుపతి సిపిఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ,మహిళా సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి , స్ఫూర్తి ఫౌండేషన్, మంచిని పెంచు సంస్థ సంయుక్తంగా సంక్రాంతి సంబరాల ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు, చిన్నపిల్లల డాన్స్ , మ్యూజికల్ చైర్స్ పోటీలు ఓటేరు క్రిష్ణ , కె . పద్మనాభ రెడ్డి లు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల పోటీలు పాటల పోటీలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. సంక్రాంతి సంబరాలు ఏడాదికోసారి కులమతాలకతీతంగా మనుషులందరినీ ఒక్కటిగా చేసే పండుగ అని కొనియాడారు. సాయంత్రం వేళ కబడ్డీ పోటీలు డాన్స్ పోటీలు ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య ,మంచిని పెంచు సంస్థ, యాజమాన్యం, స్ఫూర్తి ఫౌండేషన్ సంస్థ యాజమాన్యం ఆధ్వర్యంలో బహుమతి ప్రధాన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రతి ఇంటికి పండుగ వాతావరణం తీసుకొస్తూ సంబరాల తో యువకుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ కొత్తకోడళ్ళ తో,కొత్త అల్లుళ్లతో ఆనందాలని నింపి సకుటుంబ సమేతంగా నిర్వహించుకునే పండుగని ఆయన గుర్తు చేశారు. పిండి వంటలు గుమగుమలు, చెరుకు గడల తీపి , పాల పొంగులాతో, ఇంటి ముంగిట రంగవల్లులతో అందంగా తీర్చిదిద్దే పండుగలు అన్నారు. అత్యంత పేదవారైనా గంగిరెడ్డుల కాలనీలో ఇలాంటి సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం చాలా ఆనందదాయకం అని అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు వి.విజయలక్ష్మి , ఎఐటియు సి జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు ఎం రామకృష్ణ ,ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతా రవి, జింక నాగరాజులు ,మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బి నదియా, నగర కార్యదర్శి ఎన్ మంజుల, పర్యవేక్షణలో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సి హెచ్ శివ కుమార్ , ఏఐఎ స్ఎఫ్ నాయకులు ఓంరాజ్‌తేజసురేష్ ,దప్పునూరి ,సరిత,టీచర్ రేఖ,డ్యాన్స్ మాస్టర్‌స్వప్న ,విజయ, అలివేలు , తదితరులు పాల్గొన్నారు .

భారీగా పెంచిన రోడ్ టాక్స్‌ను రద్దుచేయాలి

- తిరుపతి జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎన్. శివ

విశాలాంధ్ర - తిరుపతి: రాష్ట్ర ప్రభుత్వం మోటార్ వాహనాల రోడ్డు టాక్స్ ను భారీగా పెంచుతూ విడుదల చేసిన ఎంఎస్ జీవో నెంబర్ వన్ ని వెంటనే రద్దు చేయాలని చదువుకున్న నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాలు లేక స్వయం ఉపాధి పథకం కింద జీవించేందుకు ఆటోలు కార్లు జీపులు లారీలు కొనుగోలు చేసి ప్రజలకు సేవలు అందిస్తూ ప్రభుత్వానికి పనులు చెల్లిస్తున్న మోటార్ వాహన ఓనర్ కం డ్రైవర్ల పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన గ్రీన్ టాక్స్ ను రద్దు చేయాలని ప్రజలపై భారాలు వేసే టోల్ పంజా అక్రమ వసూళ్లను ఆపాలని ప్రమాదకరంగా ఉన్న జాతీయ రహదారులు వీధి రోడ్లను పక్కాగా వేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని రవాణా రంగ కార్మికుల ఆందోళన చేస్తూ ఉంటే ఈ సమస్యను పరిష్కరించకుండా మోటార్ వాహన యజమానులు ఉపాధి పథకం కింద జీవనం సాగిస్తున్న డ్రైవర్ల పైన ప్రభుత్వాలు మరిన్ని ఆర్థిక భారాలు వేసే విధంగా గూడ్స్ ఆటోలు మరియు లారీలపై భారీగా రోడ్ టాక్స్ లు పెంచి రవాణా రంగాన్ని పై ఆర్థిక భారాలు వేస్తుందని మండిపడ్డారు పెంచిన రోడ్ టాక్స్ గ్రీన్ టాక్స్ ను రద్దు చేయాలని పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను నియంత్రించాలని డీజిల్ పెట్రోల్ ధరల మీద ప్రభుత్వాలేస్తున్న పన్నులు రద్దుచేసి రవాణా రంగాన్ని మోటార్ వాహన డ్రైవర్లను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

గ్రీన్ అంబాసిడర్స్‌కి పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలి : ఏఐటియుసి

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం పిచ్చాటూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని పంచాయతీ పారిశుద్ధ కార్మికులు గ్రీన్ అంబాసిడర్స్ ధర్నా పోరాట కార్యక్రమాన్ని నిర్వహించారు సత్యవేడు నియోజకవర్గ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఆంబాకం చిన్ని రాజు మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులకు నెలల తరబడి జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆంధ్ర రాష్ట్రంలో ఎంతో ఉత్సాహంగా చేసుకునేటటువంటి సంక్రాంతి పండగ పూట కూడా జీతాలు ఇవ్వకుండా గ్రీన్ అంబాసిడర్ కార్మికులను పస్తులు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్ అనే రెండు పేరుతో ప్రతిష్టాత్మకంగా చేస్తున్నటువంటి గ్రీన్ అంబాసిడర్ కార్మికుల యొక్క జీవితాలతో చెలగాటమాడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో నంబరు 680 వెంటనే అమలు చేయాలని స్వచ్ఛభారత్ కార్మికులకు పని భద్రత కల్పించి పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు ఇవ్వాలని రాజకీయంగా ఎవరిని తొలగించడానికి వీలులేదని మాస్కులు బ్లౌజులు శానిటరైజర్స్ ఇవ్వాలని అత్యున్నతమైనటువంటి న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం 26,000 ఇవ్వాలని ఈ సందర్భంగా ఆబ్బాకం చినిరాజు డిమాండ్ చేశారు గ్రామీణ పంచాయతీలలో చెత్త నువ్వు ఊడ్చి మలమూత్రాలను శుభ్రం చేసి ప్రజలకు అంటురోగాలు రాకుండా సేవ చేస్తూ ఉంటే వీరికి నెలల తరబడి జీతాలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం బటన్ నొక్కుతున్నామని చెప్పడం ఎంత హాస్యాస్పదంగా ఉందో పాలకులు గమనించాలని చెప్పి ఆయన కోరారు భార్య బిడ్డలకు రాగం వచ్చిన వైద్యం చేయించలేని దీనస్థితిలో గ్రీన్ అంబాసిడర్ ఉన్నారని తిండి లేకుండా పస్తులు ఉండాల్సి వస్తోంది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కావున జిల్లా ఉన్నతాధికారులు మానవతాద దృష్టితో ఆలోచించి సంక్రాంతి పండక్కు జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రేట్ అంబాసిడర్ నాయకులు అన్న దొరై ముని చంద్ర నియోజకవర్గం ఏ ఐ టి యు సి నాయకులు సుభాష్ విజయఎన్ గ్రీన్ అంబాసిడర్ కార్మికులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ ఒకటిని తక్షణమే రద్దు చేయాలి: ఏఐటియూసి

విశాలాంధ్ర - రేణిగుంట : ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా రేణిగుంట స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏఐటీయూసీ శ్రీకాళహస్తి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి వైయస్ మణి ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రజలు ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలు ప్రజలకు సంబంధం లేకుండా వారీ అవసరాల కోసం పాలసీలు తీసుకొచ్చినప్పుడు ఆ ప్రజలే రోడ్డు మీదకు వచ్చి నిరసన తెలుపుతారన్నారు . రాష్ట్ర ప్రభుత్వం 1861 యాక్ట్ ప్రకారం జీవో నెంబర్ ఒకటిని ప్రవేశపెట్టి ప్రజా ,కార్మిక సంఘాలు ప్రతిపక్షాలు ధర్నాలు రాస్తారోకోలు సభలు సమావేశాలు పెట్టకూడదని ఆంక్షలు విధించడానికి ఏఐటీయూసీగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల మీద కార్మికుల హక్కులు మీద పోరాడేందుకు ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం హక్కు కల్పించిందని కార్మికుల హక్కులను కాలు రాసే జీవో నెంబర్ ఒకటిని తక్షణమే రద్దు చేయాలని లేని పక్షాన కార్మిక సంఘాలను కలుపుకొని జీవో నెంబర్ 1రద్దయ్యే వరకు దశల వారి పోరాటం కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా జీవో నెంబర్ ఒకటి రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రేణిగుంట మండల అధ్యక్ష కార్యదర్శులు. వి కార్తీక్. బి మోహన్ రెడ్డి. సీనియర్ ఏఐటిసి నాయకులు మురళి. లాజరస్. మరియు మండల నాయకులు . సెల్వా .రసూల్. శివగామి. మణి. ప్రభు. తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు ప్రగతి సంస్థ వార్షికోత్సవం సందర్భంగా గురువారం సనత్ నగర్ లోని శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా డాక్టర్ సీ. రోహిణి, విశిష్ట అతిథులుగా ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు సుప్రభ, ఇన్నర్ వీల్ క్లబ్ కార్యదర్శి జీవని రెడ్డి, ఆంధ్ర మహిళా మండలి కార్యదర్శి విష్ణువందన, స్నేహాలత ముగ్గుల పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. 50 మంది మహిళలలో 5 మందిని టాప్ 5 విజేతలుగా నిర్ణయించి వారికి చీరలను బహుకరించారు. అలానే పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కన్సోలేషన్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్,.ఉపాధ్యక్షుడు బండి ధనంజయ రెడ్డి, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, పి.డి. కరిముల్లా, మామదూరు రాధయ్య, పీఆర్ గ్రానైట్ ప్రభాకర్, పూర్ణ చంద్ర, వాచ్ షాప్ రాము, పురందర్ రాజు, ప్రభాకర్, కే. సుబ్రమణ్యం, కోట వెంకటేశ్వర్లు, పిల్లిల శీను, ఆక్వా రమేష్, రాఘవ, శీను, నాగరాజు, కృష్ణా రెడ్డి, ఆర్ వి. రావు, రాజా, రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 1ని తక్షణమే రద్దు చేయాలి: ఏఐటియూసి

విశాలాంధ్ర- తిరుపతి : ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా తిరుపతి స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏఐటీయూసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి పూలమాలవేసి అనంతరం జీవోను తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రజలు ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలు ప్రజలకు సంబంధం లేకుండా వారీ అవసరాల కోసం పాలసీలు తీసుకొచ్చినప్పుడు ఆ ప్రజలే రోడ్డు మీదకు వచ్చి నిరసన తెలుపుతారన్నారు . రాష్ట్ర ప్రభుత్వం 1861 యాక్ట్ ప్రకారం జీవో నెంబర్ ఒకటిని ప్రవేశపెట్టి ప్రజా ,కార్మిక సంఘాలు ప్రతిపక్షాలు ధర్నాలు రాస్తారోకోలు సభలు సమావేశాలు పెట్టకూడదని ఆంక్షలు విధించడానికి ఏఐటీయూసీగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల మీద కార్మికుల హక్కులు మీద పోరాడేందుకు ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం హక్కు కల్పించిందని కార్మికుల హక్కులను కాలు రాసే జీవో నెంబర్ ఒకటిని తక్షణమే రద్దు చేయాలని లేని పక్షాన కార్మిక సంఘాలను కలుపుకొని జీవో నెంబర్ 1రద్దయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా జీవో నెంబర్ ఒకటి రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర కార్యదర్శి ఎన్ డి రవి, జిల్లా సహాయ కార్యదర్శి సర్దార్ శివ కుమార్, ఎపి.బాల , ఎం. శ్రీనివాసులు, అల్లా బక్షి, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సంస్కృతిని భావి తరాలకు అందిద్దాం

-రష్ ఆస్పత్రి అధినేత డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగు సంస్కృతిని భావి తరాలకు అందిద్దామని రష్ ఆస్పత్రి అధినేత డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం అన్నారు. యువనేస్తం ఆధ్వర్యంలో గురువారం శ్రీకాళహస్తి మండలం అబ్బాబట్లపల్లె గిరిజన కాలనీలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాలకు సిపాయి సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పండుగలు తెలుగు సంస్కృతికి చిహ్నాలు అని చెప్పారు. ఎన్నో తరాలుగా ఈ పండుగల సాంప్రదాయం మనకు వస్తోందన్నారు. ఇక యువనేస్తం వారు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. తమ ఆస్పత్రి ఆధ్వర్యంలో అబ్బాబట్లపల్లెలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. ఇక విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతిగా రైతే రాజు అనే అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ముగ్గు గీసిన విక్టోరియాకు మిక్సీ, రెండవ బహుమతిగా జాతీయవాదాన్ని తలపించేలా ముగ్గు గీసిన చెంగమ్మకు గ్యాస్ స్టవ్, మూడవ బహుమతిగా అన్నపూర్ణ కి రైస్ కుక్కర్ బహూకరించడంతో పాటు... ప్రోత్సాహకంగా నాలుగు, ఐదవ బహుమతిగా నాగమ్మ, మమతకు ఒక్కొక్కరికి రూ.500లు... అలాగే ముగ్గుల పోటీలలో పాల్గొన్న 90 మంది మహిళలకు కారియర్ బాక్స్ ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం నిర్వాహకులు మునిశేఖర్, న్యాయవాది తిరుమల రెడ్డి, నళిని కుమారి, సుబ్రహ్మణ్యం, యువనేస్తం కన్వీనర్ హనుమంత్ నాయక్, యువనేస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు వినోద్, తిరుపాల్, సభ్యులు నాగమణి, అరుణ, ముత్యాలమ్మ, లక్ష్మి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

జీవో రద్దుకు ప్రభుత్వం సత్వరం పూనుకోవాలి

హైకోర్టు తీర్పు పట్ల సిపిఐ హర్షం: రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు

విశాలాంధ్ర-తిరుపతి: నంబర్ 1 పై రాష్ట్ర హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంప పెట్టని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రామానాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా రాష్ట్రంలో ప్రతిపక్షాలు సభలు, సమావేశాలు పెట్టుకోకుండా చేసేందుకే జీవో నెంబర్ 1ని దొంగ చాటుగా తీసుకురావడం జరిగిందని అన్నారు. జీవో పట్ల సిపిఐ మొదటి నుండి వ్యతిరేకిస్తున్నదని బ్రిటిష్ కాలం నాటి జీవోలకు చట్టబద్ధత విషయంలో గందరగోళం నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వం బరితెగించి తీసుకొచ్చిందని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివేసిన పిటిషన్ పై నేడు హైకోర్టు స్టే ఇవ్వడంతో ప్రభుత్వ కుట్ర బయట పడిందని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న పలు జీవో ల విషయంలో కోర్టు అక్షింతలు వేయడం సాధారణం అయిపోయిందని పేర్కొన్నారు.. ఇప్పటికైనా ప్రభుత్వం జీవో నెంబర్ వన్ ను పూర్తిగా రద్దు చేయాలని రామానాయుడు డిమాండ్ చేశారు.

సంకల్పంతో ముందుకు సాగుదాం

విశాలాంధ్ర - బుచ్చి నాయుడు కండ్రిగ : భారతీయ సంస్కృతి , సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పి జాగృతం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని సహజ సంపద యోగ గురువు సురేష్ నాయుడు అన్నారు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి గురువారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని వివేకానంద విగ్రహానికి పాఠశాల పూర్వ విద్యార్థులు పుష్పాంజలి ఘటించారు .అనంతరం యువకులు మాట్లాడుతూ వివేకానంద రచనలు, సందేశాలు, భావితరాలకు,ముఖ్యంగా యువతకు ఆదర్శనీయమన్నారు కులాలు, మతాలు, భాషలు, ప్రాంతాలు, వర్గాలు, వంటి వైషమ్యాలు విడనాడి విశ్వమానవజాతికి ఈ విశ్వంలో ప్రతి ఒక్క దేశం.. ప్రతి ఒక్క వ్యక్తి స్వామి వివేకానందుడిని, ఎంతగానో గౌరవిస్తారు. ఎందుకంటే భారత దేశం తరపున అమెరికా వెళ్లి అక్కడి ప్రజలందరిచేత తన మాటతీరుతో అందరి చేత శభాష్ అనిపించుకున్నారు. మన దేశంలో ఆధ్యాత్మిక విషయాల గురించి, సనాతన ధర్మం గురించి విశ్వానికి ఎంతో చక్కగా సౌభ్రాతృత్వాన్ని అనుసరిస్తూ వివేకానందుని బాటలో నడుద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు షణ్ముగం, కె.సి.శ్రీనివాసులు, సురేంద్ర, ఉషారాణి, సుబ్రమణ్యం, మునికుమార్, నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు యువశ్రీ మురళి తదితరులు పాల్గొన్నారు.

పేదవారి సేవలో ఆనందం, సంతృప్తి

- రాజనేని శ్రీనివాస్‌నాయుడు

విశాలాంధ్ర-చిల్లకూరు: రాజనేని రామానాయుడు ట్రస్టు అధినేత నిర్వాహకులు రాజనేని శ్రీనివాస్ నాయుడు గురువారం చేడిమాల గ్రామంలో గూడూరు డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలలోని 9మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, ఒకరికి వాకర్ లను అందచేసారు. దాత రాజనేని మాట్లాడుతూ పేదలకు సేవచేయడంలోనే తనకు ఆనందం, సంతృప్తి ఉంటుంది అని తెలిపారు. పేదలను ఆదుకునేందుకు ట్రస్టు ఎల్లప్పుడూ ముందు ఉంటుంది అన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది సంక్రాంతి పండుగ వారంరోజులపాటు మండలంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. అనంతరం దివ్యాంగులు రాజనేని శ్రీనివాస్ నాయుడుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు పిచ్చయ్య నాయుడు, కార్యదర్శి రామయ్య నాయుడు, ప్రతినిధులు బాబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర భారతిలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణ మాళవ్యనగర్ లోని శ్రీ స్వర్ణాంధ్ర భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణంలో డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామ సాంప్రదాయ దుస్తులతో, రకరకాల అలంకర ణలతో జంగం దేవయ్య, హరిదాసులు, సోదెమ్మలు, బసవయ్యలు, రైతులు, రచ్చబండ పెద్దమనుషుల వేషాలతో ఆహుతులను ఆకట్టుకున్నారు. రకరకాల రుచులతో కూడిన ఫలహారాల, శాలలు ఆహ్వానితులను మైమరపించేలా చేశాయి. డీఎస్పీ, మాతమ్మల దీవెనెలు పొందుకున్న పెద్దలు రచ్చబండ కార్యక్రమంలో పిల్లలతో ముచ్చటించి రంగవల్లులను సందర్శించి భోగిమంటలు వేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలతో మంచి తెలివి కలిగి ఆరోగ్యవంతులుగా ఉండాలని సందేశానిస్తూ గూడూరు ప్రజలకు పోలీసు శాఖ నుండి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రంగవల్లుల పోటీలను డీఆర్డబ్ల్యూ విశ్రాంత ఎకానామిక్స్ ఆచార్యులు ఆర్ఎస్. రాజ్యలక్ష్మి పర్యవేక్షించారు. న్యాయ నిర్ణేతలు సూర్యనారాయణ రెడ్డి విజేతలను ప్రకటించారు. గూడూరు మాజీ మునిసిపల్ ఛైర్మెన్ కె. కల్పలత, స్వర్ణాంధ్రభారతి జూనియర్ కళాశాల కరెస్పాండెంట్ వై. రేణుకారెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. పిల్లలకు భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ పి. నవకోటి నాయుడు, అకడమిక్ డీన్ సిడి. సునీల్ రాజ్, అకడమిక్ కో ఆర్డినేటర్‌కె. హరిక్రిష్ణ,ప్రాథమికపాఠశాలఇన్చార్జిసి.సింధు,పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందిపాల్గొన్నారు.

మాస్టర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ టీ షర్ట్‌ల ఆవిష్కరణ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో గురువారం మాస్టర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ టీ షర్ట్ లను ఆవిష్కరించారు. గత 15 ఏళ్లుగా కనుమూరి హరిచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 40ఏళ్లు నిండిన వెటరన్స్ క్రీడాకారులకు సంక్రాంతికి ముందు మూడురోజుల పాటు మాస్టర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగానే ఎనిమిది జట్లకు సంబంధించిన టీ షర్ట్ లను ఆవిష్కరించారు. ఈ నెల 13, 14, 15 తేదీలలో రసవత్తరంగా, ఆహ్లాదభరిత వాతావరణంలో ఈ పోటీలు కొనసాగనున్నాయి. ఈ సందర్భ ంగా నిర్వాహకులు కనుమూరి హరిచంద్ర రెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి ఈ సంక్రా ంతిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సంక్రాంతికి వచ్చే పాత స్నేహితులతో కలిసి ఈ టోర్నమెంట్ ఆడటం చాలా ఆనందదాయకం అన్నారు. ఎప్పటికీ ఇలాగే ఈ టోర్నమెంట్ జరగాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మనపాటి రవీంద్రబాబు, ఆర్గనైజేషన్ సెక్రటరీ నూర్ అహ్మద్, సెక్రటరీ టీ.నాగేశ్వరరావు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

నాయుడుపేట ఎంసి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తంబిరెడ్డి జనార్దనరెడ్డి

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట ఎఎంసి కార్యాలయంలో గురువారం ఎఎంసి చైర్మన్ గా వైసిపి నాయకులు తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన అనంతరం బాధ్యతలు చేపట్టారు. అనంతరం జనార్దన్ రెడ్డి సన్మాన కార్యక్రమం డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సంఘ సంస్కర్త స్వామి వివేకానంద జయంతి వేడుకలు గురువారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల స్వామి వివేకానందుని విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఖ్యాతిని కొనియాడారు. వివేకానందుని బాటలో యువత నడవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, డీయస్పీ విశ్వనాథం, సీఐ అజయకుమార్, బీజేపీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు చంద్రప్ప, బాలసుబ్రమణ్యం, శంకరయ్య, వ్యవసాయ అధికారి సూర్య ప్రకాష్, చిలకా రంగయ్య, పిళ్ళారి బత్తినయ్య, సామాజిక సమరసత వేదిక సభ్యులు సురేష్,సుబ్రహ్మణ్యంరెడ్డి,హరిబాబు,హేమ కుమార్, శ్రీనివాసరావు, దొర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మన గ్రోమోర్ సంక్రాంతి పండుగ

విశాలాంధ్ర - ఏర్పేడు: ఏర్పేడు మండలం లోని మన గ్రోమోర్ సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి సంబరాల్లో భాగంగా పాతవిరాపురం గ్రామంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు ఇందు సందర్భంగా గ్రామంలోని వారు పాల్గొని రకరకాల ముగ్గులు వేసి విజేతలుగా నిలిచిన వారికి మొదటి రెండవ మరియు పాల్గొన్న వారందరికీ కామన్ గిఫ్ట్ ఇవ్వడం జరిగినది గ్రామ సర్పంచ్ అయిన పాతగుంట మంజుల మరియు మండల వైసీపీ అధ్యక్షులు పాతగుంట గురువారెడ్డి చేత బహుమతులు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ ఏరియా మార్కెటింగ్ మేనేజర్ భాను ప్రకాష్ మరియు మేనేజర్ అశోక్ కుమార్ ఫీల్డ్ ఆఫీసర్ శివ అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు